## నేడు ఉమ్మడి మండలంలో మంత్రి నిరంజన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

గోపాల్‌పేట, నవంబర్ 13: గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో మంగళవారం వనపర్తి నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు గాజుల కోదండం, రఘురామారావు సోమవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు మున్ననూర్, 8 గంటలకు జయన్న తిరుమలాపురం, 9 గంటలకు ఏదుట్ల, 10 గంటలకు చెన్నారం, 11 గంటలకు గొల్లపల్లి, మధ్యాహ్నం 12 గంటలకు చీర్కపల్లి, 1 గంటకు ఏదుల, 2.30 గంటలకు అనంతపురం, 3:30 గంటలకు కొంకలపల్లి, 4:30 గంటలకు గౌరిదేవిపల్లి, 5:30 గంటలకు బండరావిపాకుల, 6:30 గంటలకు శానాయిపల్లి, 7:30 గంటలకు నాగపూర్, 8:30 గంటలకు రేవల్లిలో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పార్టీశ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

వనపర్తి రూరల్, నవంబర్ 52: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతున్న విద్యార్థులకు రాంకీ ఫౌండేషన్, పరవస్తు క్రియేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచితంగా రెసిడెన్షియల్‌తోపాటు, ఉచిత శిక్షణ ఉంటుందని ఫౌండేషన్ ప్రతినిధులు, ఎస్‌వీ రామిరెడ్డి, గద్దె భాస్కర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 26న అర్హత పరీక్ష ఉంటున్నట్లు వెల్లడించారు. మరింత సమాచారం కోసం 7993084498, 9703651233 పొందాలని తెలిపారు.

## గొప్పకలలు కనాలి

◆ కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్



బాలభవన్ చిన్నారులతో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి టౌన్, నవంబర్ 13: గొప్ప కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చిన్నారులకు సూచించారు. సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో చిన్నారులతో కలిసి ఆయన దీపావళి వేడుకలను జరుపుకొన్నారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టి వారితో ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో రామమహేశ్వరరెడ్డి, బాలభవన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఖిల్లాఘణపురం, నవంబర్ 13: మండలంలోని అంతాయపల్లికి చెందిన అరుణ ఆర్థిక ఇబ్బందులు తాళలేక మృతిచెందింది. మృతి విషయం తెలుసుకున్న జిల్లా కార్మిక సంఘం అధ్యక్షుడు విక్రమ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలి మృతివార్తను మంత్రి నిరంజన్‌రెడ్డికి తెలపడంతో కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పినట్లు విక్రమ్ చెప్పారు. కార్యక్రమంలో మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ

వనపర్తి టౌన్, నవంబర్ 13: జిల్లా కేంద్రానికి చెందిన గంధం బుజ్జమ్మ వర్ధంతి సందర్భంగా సోమవారం చిట్యాల సమీపంలో ఉన్న చేయూత ఆనాథాశ్రమంలో చిన్నారులకు పండ్లు, పటాకులను పంపిణీ చేసినట్లు బాలరాజు తెలిపారు. ప్రజావాగ్గేయకారిణి గంధం బుజ్జమ్మ సేవలపై పాటలు పాడుతూ చిన్నారులకు సందేశమిచ్చారు. కార్యక్రమంలో జనజ్వాల రాధాకృష్ణ, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు

గోపాల్‌పేట, నవంబర్ 13: ఏదుల మండలంలోని అనంతపురం గ్రామానికి చెందిన ముత్యాల్‌రెడ్డి (63) రేవల్లి మండల కేంద్రంలో అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. అనంతపురం గ్రామానికి చెందిన ముత్యాల్ రెడ్డి (63) భార్య 20ఏండ్ల కిందట అతడిని వదిలి వెళ్లిపోవడంతో ఎటూ దిక్కుతోచని స్థితిలో ఒంటరిగా రేవల్లి బస్‌స్టాప్‌లో 8ఏండ్లుగా ఉంటూ జీవనం గడుపుతున్నాడు. గ్రామస్తులు తోచిన సాయం అందించేవారు. ఆదివారం అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతిచెందాడు. అతడికి ఎవరూ లేకపోవడంతో గ్రామ ప్రజాప్రతి నిధులు, గ్రామస్తులు పంచాయతీ ట్రాక్టర్‌పై శవాన్ని తీసుకువెళ్లి వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించారు.



బోరింగ్‌తండాలో ఇంటింటి ప్రచారంలో మంత్రిని గెలిపించాలని అభ్యర్థిస్తున్న సర్పంచ్ జయంతి



బున్యాదిపురంలో ప్రచారం చేస్తున్న సింగిరెడ్డి వాసంతి

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

◆ మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి
◆ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం



బుద్దారం లక్ష్మీతండాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సింగిరెడ్డి వాసంతి

పెబ్బేరు, నవంబరు 13: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలం బున్యాదిపురంలో ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓట్లడిగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధి మధ్యలో ఆగిపోకూడదని అన్నారు. అందుకే తిరిగి బీఆర్ఎస్ సర్కారు రావాల్సిన అవసరముందని చెప్పారు. వనపర్తి నియోజవకర్గంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే నిరంజన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆమె అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వనం రాములు, సర్పంచ్ గోవిందమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ సత్తార్, బీఆర్ఎస్ నాయకుడు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

### తండాలు మరింత అభివృద్ధి

గోపాల్‌పేట, నవంబర్ 13: తండాలు ప్రత్యేక పంచాయతీలతో మరింత అభివృద్ధి చెందుతున్నట్లు, అభివృద్ధి కొనసాగింపునకు సీఎం కేసీఆర్ సర్కార్‌ను మరోమారు గెలిపించుకుందామని మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. ఆదివారం ఆమె మండలంలోని పాటిగడ్డ తండా, ధర్మతండా, లక్ష్మీ తండా, జాంప్లా తండాల్లో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యాని ఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ సర్కార్‌లో ప్రతితండాకు బీటీరోడ్డు ఏర్పాటుతో రవాణా సదుపాయం మరింత మెరుగైందన్నారు. పల్లె ప్రగతితో తండాలు సుందరంగా తయారయ్యాయన్నారు. సాగునీటి రాకతో ఉన్నచోటే పనులు దొరుకుతుండడంతో వలసలు ఆగిపోయాయన్నారు. అహర్నిశలు జిల్లా అభివృద్ధిని శ్రమిస్తూ, రైతులకు సాగునీటిని అందించిన మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంద భార్గవి, ఎంపీపీ అడ్డాకుల సంధ్య, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ బిల్లకంటి పద్మమ్మ, శంకర్ నాయక్, సాలీ, ఎంపీటీసీ అర్రు శ్రీదేవి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్ బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రావణ్‌కుమార్, నాయకులు పూల్యానాయక్, జాంప్లా నాయక్, రేఖ, సాయిలీల, అనిత తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి ప్రదాతను గెలిపించుకుందాం

పెద్దమందడి, నవంబర్ 13: నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని బలిజపల్లి సర్పంచ్ జయంతి ప్రజలకు సూచించారు. సోమవారం మండలంలోని బలిజపల్లి బోరింగ్‌తండాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యాశీలారెడ్డి, పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన నియోజకవర్గ అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి అభివృద్ధి చెందుతున్న జిల్లాల సరసన నిలిపారన్నారు. పెద్దమందడి మండలానికి సాగునీటిని తీసుకొచ్చి సస్యశ్యామలం చేసి రైతుల కళ్లల్లో సంతోషాన్ని నింపాడని గుర్తుచేశారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతను గెలిపించుకొని మరింత అభివృద్ధిని సాధించుకుందామని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేశ్, నాయకులు పానుగంటి రాజు, కృష్ణయ్య, చెన్నయ్య, రాములు, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, రాజేశ్, వెంకటయ్య, గేగ్యానాయక్, తండావాసులు తదితరులు ఉన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

గోపాల్‌పేట, నవంబర్ 13: గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు వనపర్తి నియోజక బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి, భారీ మెజర్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యాని ఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పొల్కెపహాడ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ వర్నె రజని, ఎంపీటీసీ మంద రత్నకుమారి, రైతుబంధు గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్ రావు, జెన్‌కో రిటైర్డ్ ఎస్ఈ మంద తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు వడ్డెమాన్ రవి, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్, వార్డుసభ్యులు నాగయ్య, పులేందర్, నాయకులు పాల్గొన్నారు.

### జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

శ్రీరంగాపురం, అక్టోబర్ 13: మండలంలోని వెంకటాపురంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ సందర్భంగా యువ నాయకుడు వెంకటేశ్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసేలా ప్రచారం నిర్వహించామన్నారు. వెంకటాపురంలో గడపగడపకూ తిరుగుతూ తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పొల్కెపహాడ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వెంకటాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు